RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 128 పేజీలు: 08 బుధవారం22అక్టోబర్2025





# పోలీసులుఅంటే నమ్మకం

## ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం..

ప్రజా గొంతుక డెస్క్ పోలీస్ అంటే నమ్మకం.. విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోవడానికి సైతం మన పోలీసులు వెనుకంజ వేయడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.దేశ వ్యాప్తంగా 194 మంది తెలంగాణాలో ఆరుగురు అధికారులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మూడు రోజుల క్రితం కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కోటీ రూపాయల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం ఇస్తామమని ప్రకటించారు. బలిమెలలో జరిగిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 33 మంది కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. గాజులరామారంలో 200 గజాల స్థలాన్ని ఇస్తున్నామని ప్రకటించించారు. ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ దేశంలోనే తెలంగాణ పోలీసులు అగ్రస్థానంలో ఉన్నారని.. నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు పెరగనీయకుండా చూశారని తెలిపారు. నేరం చేస్తే తప్పించుకోలేరు అన్న నమకాన్ని, ప్రజలు విశ్వాసాన్ని చూరగొన్నారని చెప్పారు



# కేబినెట్ మంత్రులను

## దండుపాళ్యం అంటారా

ప్రజా గొంతుక డెస్క్ కేబినెట్ మంత్రులను బిఆర్ఎస్ నాయకులు దండుపాళ్యం అని అహంతో మాట్లాడతారా? అని అడ్లూరి ప్రశ్నించారు. బేడీలు వేసి రైతులను తీసుకెళ్లిందెవరో అందరికీ తెలుసు అని అబద్ధాలు, మోసాలకు కేరాఫ్ బిఆర్ఎస్ నాయకులు అని, కాంగ్రెస్ వాళ్లను అనే హక్కు హరీష్ రావు, కెటిఆర్ కు లేదని విమర్శించారు. పదేళ్లు రాజ్యమేలి ప్రజలకు ఏం చేశారో గుండెపై చేయి వేసుకొని చెప్పాలని, విలాసవంతమైన జీవితాలు ఎలా గడుపుతున్నారో బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు.ఆరోపణలు నిజమే అని ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు.

# దీపావళి గిఫ్ట్‌గా ఉద్యోగులకు కార్లు

ప్రజా గొంతుక డెస్క్ కాస్మిక్ ప్రైవేట్ లిమిట్ అనే కాస్మిక్ సోలార్ కంపెనీ దీపావళి సెలబ్రేషన్స్‌లో భాగంగా తమ ఉద్యోగులకు 8 కార్లు, రెండు టూ వీలర్లతో పాటు పలు గృహోపకరణాలను బహుమతిగా ఇచ్చింది. టెక్నాలజీ మాత్రమే కాదు, ఉద్యోగుల వల్లే కంపెనీ ప్రగతి సాధ్యమని కాస్మిక్ సోలార్ కంపెనీ నమ్ముతుంది.అత్యంత ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు కార్లు, టూ వీలర్లు గిఫ్ట్‌గా ఇచ్చారు. 8 కార్లు, 2 టూవీలర్లు, గృహోపకరణాలను దీపావళి గిఫ్ట్‌గా ఇచ్చిన కాస్మిక్ పవర్ లిమిటెడ్ కంపెనీ, ఇండియాలోనే మొట్టమొదటి సోలార్ కంపెనీగా నిలిచింది.






# దానం నాగేందర్ మా ఎమ్మెల్యే

ప్రజా గొంతుక డెస్క్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై కేటీఆర్ విమర్శలు చేశారు. దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయినప్పటికీ, ఆయన పేరు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఎలా వచ్చింది?. ఆయన ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీలో చేరారు అనే విషయం ప్రజలందరికీ తెలుసు. ఎమ్మెల్యేల చేరికల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి నీతి లేదు.స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఏఐసీసీ చేర్చిందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.



# రేవంత్ సర్కారుకు బుద్ధి చెప్పండి

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కారుకు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు గెలిపించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు కోరారు.రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు..బస్తీల ప్రజలకు ఇబ్బంది కలగవద్దని, గడప దగ్గరలోనే వైద్య సేవలు అందించేలా రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారు. అందులో 350 బస్తీ దవాఖానాలను ఒక్క హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు చేస్తే, ఇప్పుడు వాటిని నిర్వీర్యంగా మార్చారు.



# ఈవీ చార్జింగ్ స్టేషన్లకు సబ్సిడీ

ప్రజా గొంతుక డెస్క్ ఎలక్ట్రిక్ వెహికిల్ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే ఆశావహులకు కేంద్రం సబ్సిడీ అందించనున్నది. పీఎం ఈ డ్రైవ్ పథకంలో భాగంగా 70-100% సబ్సిడీమంజూరుచేయనున్నది.ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేస్తే 100%, నగరాల్లో, హైవేలపై ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థలు ఏర్పాటు చేస్తే 80-70%, బ్యాటరీ చార్జింగ్ స్టేషన్లు, షాపింగ్‌మాల్స్, మార్కెట్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేస్తే 80% సబ్సిడీగా ఇస్తారు. చార్జింగ్ స్టేషన్ నిర్మాణం పూర్తైన తర్వాత ఈ పథకం కింద ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుందని దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ తెలిపారు



# ఏపీకి పెట్టుబడుల వరద

ప్రజా గొంతుక డెస్క్ ఏపీకి పెట్టుబడుల వరద పారుతోంది. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ విశ్వ ప్రయత్నాలు చేసి ప్రపంచ స్థాయి కంపెనీలను ఏపీకి తెస్తున్నారుప్రస్తుతం నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారు. అక్కడ కంపెనీలతో మాట్లాడుతున్నారు. యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేలో తో పాటు తదితర యూనివర్సిటీలలో పర్యటించి అక్కడున్న విద్యా విధానాలను పరిశీలించారు. ఏపీలో విద్యా వ్యవస్థను ఆధునీకరించడం కోసం తన పర్యటనను ఆయన ఈ విధంగా వినియోగించుకున్నాడు. ఇలా ఆస్ట్రేలియాలో పెట్టుబడుల కోసం, విద్యావిధానాల కోసం పర్యటిస్తున్నారు. ఏఐ కంపెనీలతో లోకేష్ మాట్లాడుతున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం22అక్టోబర్2025

## అమరుల త్యాగాలు వెలకట్టలేనివి...



ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 21) పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని పోలీస్ స్టేషన్లో అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...1999 సెప్టెంబర్ 13న పాపన్నపేట పోలీస్ స్టేషన్ ను మావోయిస్టులు పేల్చివేయడం చాలా బాధాకరమన్నారు.ఈ ఘటనలో అమరులైన పోలీసులు హెడ్ కానిస్టేబుల్ రఘునందన్, కానిస్టేబుళ్లు అబేద్ హుస్సేన్, రాంచందర్, ప్రసాద్, నర్సింలు చిత్రపటాలకు నివాళులు అర్పించారు.వీరితో పాటు వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ వివిధ ఘటనల్లో అమరులైన పోలీసులను ఎప్పటికీ మరువబోమన్నారు.పోలీసులు పగలు రాత్రి తేడా లేకుండా శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.ఏఎస్సై తుక్కయ్య, కానిస్టేబుళ్లు బస్వరాజ్, శివకుమార్, నర్సింలు, వెంకటేష్, యాదగిరి, నాగలక్ష్మీ, తదితరులున్నారు.

## పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రం తెలంగాణ.



ఎంపీ గడ్డం వంశీకృష్ణ .ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలనే లక్ష్యంతో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దుబాయ్‌లో ప్రముఖ పెట్టుబడిదారులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వంశీకృష్ణ తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలు పారిశ్రామిక పెట్టుబడుల కోసం అత్యంత అనుకూలమైన ప్రాంతాలని వివరించారు. బొగ్గు, విద్యుత్, రైల్వే, రోడ్లు వంటి మౌలిక వసతులు ఉన్న ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే వేలాది మందికి ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని తెలిపారు. గనులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, విద్యుత్ ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్, ఎడ్యుకేషన్ , హెల్త్ సెక్టార్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు దుబాయ్ వ్యాపార వర్గాలను ఆహ్వానించారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులతో సహకారం కొనసాగిస్తామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రచారంలో పాల్గొన్న మంత్రి వివేక్.



ప్రజా గొంతుక న్యూస్/ రిపోర్టర్ నూక రాందాసు జూబ్లీహిల్స్ నియోజకవర్గం, రహమత్ నగర్ డివిజన్ టీ అంజయ్య నగర్, ఆరోగ్య నగర్, నందు నగర్ ప్రాంతాల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ , గడప గడపకు ప్రచారం నిర్వహించారు.కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి ,సీనియర్ నాయకులు భవానీ శంకర్,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మమేకమై ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను వివరించారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.



## శ్రీ భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న గంగుల రజిని రామ్ రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 21: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల రజిని రామ్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా శివంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా అనతి కాలంలోనే వెలుగొందుతున్న శ్రీ బగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దర్శనానికై రావడం జరిగింది. ఆలయ స్థల దాత జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారి ఉపాసకులు శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గంగుల రజిని రామ్మోహన్ రెడ్డి దంపతులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిలుట్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుర్ర ఆంజనేయులు గౌడ్, సంద్ర సుదర్శన్, పెద్దపులి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం.





రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా. ప్రజా గొంతుక న్యూస్/రామగుండం/రిపోర్టర్ నూక రాందాసు శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్, ఎన్టీపీసీ , ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నిజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబంధించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేర్మట నుండి బంగారిగడ్డ రోడ్డును బీటీ రోడ్డుగామార్చాలి:




ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలి: సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ. (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ), చండూర్: నేర్మట నుండి బంగారిగడ్డ రోడ్డును బీటి రోడ్డు గా మార్చాలని, ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేసిపనులు వెంటనే ప్రారంభించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. మంగళవారంనేర్మట నుండి బంగారిగడ్డకు పోయే మట్టిరోడును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ రోడ్డు వెంట నడవాలంటే ప్రజలకు, రైతులకు,వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఈ రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఇప్పటికే ఈ రోడ్డుకు ప్రపోజల్ ప్రభుత్వానికి పంపారని, వెంటనే ఈ రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా ప్రజా సమస్యలు పరిష్కరించకుండా భావద్వేగాలను రెచ్చగొడుతూ విధ్వంస పాలన కొనసాగిస్తుందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడం వలన గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ఏడాది కాలంగా అధికారుల ఇన్చార్జి పాలనలో జవాబుదారితనం లోపించిందని, దాని ద్వారా గ్రామ అభివృద్ధి కుంటుపడిందని ఆయన అన్నారు. నేర్మట నుండి బంగారిగడ్డ పోయే ఈ మట్టిరోడు వర్షం వస్తే బురద మయంగా మారడంతో ఈ రోడ్డు పక్కనే ఇండ్లు ఉండడం వల్ల ఈగలు,దోమలు ఇండ్లలోకి ప్రవేశించడం వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలకు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులుఈరటి వెంకటయ్య,బి. స్వామి, నారాపాక శంకరయ్య, లింగస్వామి, కొత్తపల్లి వెంకన్న, నరసింహ, వెంకటయ్య, స్వామి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెనుగొండ ఆటో యూనియన్ నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి సమ్మి గౌడ్ చిరువేరు విరాళం



దేవాలయం చుట్టూ స్టీల్ ఫెన్సింగ్ కు 20వేల రూపాయలు అందించిన సమ్మిగౌడ్ ప్రజాగొంతుక/ కేసముద్రం/ అక్టోబర్ /21 కేసముద్రం గ్రామం పెనుగొండ ఆటో యూనియన్ మత సామరస్యానికి ప్రతీకగా ఆటో డ్రైవర్లకు, ప్రయాణీకులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దీవిస్తూ మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణం చేపట్టారు. యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ గ్రామంలో ఆటో కేంద్రం వద్ద ఉన్న మైసమ్మ తల్లిని చెట్టు కింద కొలిచేవారమని అనంతరం ఆటో డ్రైవర్ల సహకారంతో రేకుల షెడ్డుతో నీడను ఏర్పాటు చేసినప్పటికీ అందరినీ కంటికి రెప్పలా కాపాడుతూ మైసమ్మ తల్లికి శాశ్వత ఆలయ నిర్మాణం చేపట్టాలని సంకల్పించి ఆటో డ్రైవర్లు, గ్రామ పెద్దలు మండలం లోని ప్రజా ప్రతినిధుల సహకారాన్ని కోరామని తెలిపారు. అడగగానే స్పందించి ఆలయం చుట్టూ ఏర్పాటు చేసే స్టీల్ ఫెన్సింగ్ కు మండల కాంగ్రెస్ నాయకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ 20 వేల ఆర్థిక సహాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు మామూలుగా ఆలయాలను హిందువులు మాత్రమే నిర్మిస్తారని కానీ అందుకు భిన్నంగా హిందు, ముస్లీం తేడాలు లేవని దేవుడు ఎవరికైనా ఒక్కరేనని విశ్వాసం వ్యక్తం చేస్తూ మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందించదగ్గ విషయమని, అలాంటి వారితో నేను సైతం ఉండాలని, మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణంలో తనకు భాగస్వామ్యం కల్పించిన పెనుగొండ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్, ఇతర సభ్యులకు సమ్మయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు కమిటీ ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్ పాషా, తాటి వీరన్న,నాంచారి శ్రీను ఈసాల లక్ష్మయ్య కొండ బత్తుల నరేష్ దేవరపు వెంకన్న తాటి ఉపేందర్ ముత్యం వెంకన్న బొమ్మర మల్లయ్య,తాటి కుమారస్వామి, షేక్ ఇమ్రాన్,షేక్ అమీర్, చిన్నబోయిన వీరన్న, పూణెం సంతోష్,కల్తీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవోకు వినతి పత్రం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అందజేశారు.ఆరు కాలాలు కష్టపడి పండించిన వరి పంట దాన్యం వర్షాలతో మధ్య దళారులతొ మద్దతు ధర లేక అధిక తుకంతో రైతాంగం నష్టపోతున్నారు. అక్కడక్కడ కేంద్రాలు ప్రారంబించినా నేటికీ కొనుగోలు జరుగలేదు.వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంబించి మద్దతు ధర కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు కలిపించాలని రైతులకు సెడ్లు మంచినీరు.వాచ్మెన్ కరెంటు దాన్యం ఆరాబోయడానికి నేల చదునుచేయాలి.రైతాంగానికి ఇబ్బందులు లేకుండా ప్రాదమిక వసతులు కల్పించాలి.హమాలి డబ్బులు చెల్లించాలని ఆర్ డి ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య ఉపాధ్యక్షులు పడమటి కృష్ణారెడ్డి బొక్క యాదిరెడ్డి ఏనుగు నర్సిరెడ్డి గడగోటి నరసింహా జంగయ్య యాదమ్మ నర్సిరెడ్డి రంగారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిండు గర్భవతిని కుల దురహంకార హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి



కేవీపీస్ జిల్లా అధ్యక్షులు డిమాండ్ నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:21 కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం గేర్రె గ్రామంలో తన కుమారుడు గిరిజన యువతిని కులాంతర వివాహం చేసుకున్నాడని కోడలు 9 నెలల నిండు గర్భావతి తలండి శ్రావణి రాణిని అత్యంత క్రూరంగా హత్య గావించిన శివార్ల సత్తయ్యను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు మంగళవారం హాలియా లో ఒక ప్రకటన విడుదల చేశారు,ఈసందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ తలండి శ్రావణి రాణి ఎదురు ఇంట్లో ఉంటున్న శివార్ల శేఖర్ ను ఏడాది క్రితం కులాంతర వివాహం చేసుకుంది తన కుమారుడు శేఖర్ శ్రావణి రాణిని వదిలేసి రావాలని ఆమె ఒక గిరిజన మహిళా కులం తక్కువ మహిళ కాబట్టి తక్షణమే వదిలేయాలని పలుమార్లు కొడుకును బెదిరించాడు అయినా ప్పటికీ శేఖర్ శ్రావణి రాణితోటే ఉంటూ ఆమె తల్లి గారిఇంట్లోనే నివాసం ఉంటున్నారు శ్రావణి రాణి కుటుంబ సభ్యులు లేని సమయంలో చూసిన శేఖర్ తండ్రి సత్తయ్య అత్యంత క్రూరంగా గొడ్డలితో నరికి చంపాడు నిండు గర్భవతి అనే కనీస మానవీయ కోణాన్ని కూడా విస్మరించి హత్యగావించాడు రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయడంలో ఘోరంగా విఫలమవుతుందని అన్నారు, కుల దురహంకార హత్యలన్ని ప్రభుత్వ హత్యలుగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు, ఆమెను హత్య చేసిన సత్తయ్య తన కుమారుడు కుమార్, కోడలు కవిత ఈ హత్యలో పాత్రధారులందరిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు కులాంతర వివాహిత రక్షణ చట్టం చేయడం ద్వారా కుల దురహంకారహత్యలను నివారించడానికి ప్రయత్నించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కుల దూరహంకారహత్యను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో దుబ్బ రాంబాబు, కేతేపల్లి మురళి, కేతేపల్లి ప్రసాద్, కొండల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# సత్యనారాయణ స్వామి.. ఆశీస్సులు ప్రజల పైన ఉండాలి.. బండ రాజు

కోలన్ గూడా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు.. బండ హైమావతి రాజు, మరియు బండ గౌతమి మల్లేష్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 21) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కోలన్ గూడా గ్రామంలో.. సత్యనారాయణ స్వామి కథను.. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండ హైమావతి రాజు, మరియు బండ గౌతమి మల్లేష్ లు ఘనంగా నిర్వహించడం జరిగింది సత్యనారాయణ కథ చాలా పవిత్రంగా భావించి కోరిన కోరికలు నెరవేరుతాయి అంటూ బండ రాజు తెలియజేస్తూ గ్రామ ప్రజలందరి పైన సత్యనారాయణ స్వామి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని గ్రామస్తుల అందరిని ఆశీర్వదించాలని కోరుకుంటూ ఈ యొక్క సత్యనారాయణ స్వామి కథలో పాల్గొన్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు



# మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

కలెక్టర్ హనుమంతరావు వలిగొండ అక్టోబర్ 21 ప్రజా గొంతుక మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం వలిగొండ మండలంలోని వెంకటేశ్వర జెడ్పీఎచ్ ఎస్ స్కూల్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు...స్కూల్ లో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని . ప్రస్తుతం 10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు సిలబస్ ఎంత వరకు పూర్తి అయిందని స్కూల్ ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు.10 వ తరగతి సోషల్ క్లాస్ ను కలెక్టర్ విద్యార్థులతో కలిసి వినడం జరిగిందివిద్యార్థుల చేత ఇండియా మ్యాప్ వేయించారు. విద్యార్థులు అందరూ ఇప్పటి నుండి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలి అన్నారు. ఈ సంవత్సరం కూడా ఈ స్కూల్ లో 100% ఉత్తీర్ణత సాధించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ఎక్కువ మార్కులు వచ్చిన వారికి సైకిల్స్ బహుమతి గా ఇవ్వడం జరుగుతుందని . అలాగే మీ తల్లిదండ్రులను కూడా సన్మానించడం జరుగుతుంది అని సూచించారు.

*తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వేలోపాలుపంచుకోండి :
https://www.telangana.gov.in/telanganarising/

TELANGANA RISING 2047
Take Citizen Survey Now

# తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి:

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ పిలుపు కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ఈనెల 25 తో ముగియనున్న సర్వేతెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన “తెలంగాణ రైజింగ్ – 2047 “ సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్ – 2047 “ సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున %ఝఝ.వశ్రీఖఅస్త్రుఋఋ.స్త్రశీజ.ఱఅ ̄/వశ్రీఖఅస్త్రుఋఖతీఱంఱఅస్త్ర% అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు

# ఆగమయ్యకీ నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



బాలాపూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకుల ఘన నివాళి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 21) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందాల శ్రీరాములు తండ్రి అందేలా ఆగమయ్య పార్థివ దేహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది బాలాపూర్ మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జి బోర్ర రవి మాదిగ, ఆదిలా అమ్రష మాదిగ, వంక ఉపేందర్ మాదిగ, సిహెచ్ చిన్న మాదిగ, డీకే నరసింహ మాదిగ, మహేశ్వరం నియోజకవర్గం ప్రజాతీర్పు పత్రిక ఇన్చార్జి వై యాదగిరి తదితరులు పాల్గొనడం జరిగింది

# శ్రీ భగలాముఖి ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 21: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దేవాలయంలో అమావాస్య పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన పూజారి అమ్మవారి ఉపాసకులు శ్రీశాస్త్రుల వెంకటేశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ స్థలదాత మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ వార్డ్ నెంబర్ వంజరి కొండల్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగళ్ళ లక్ష్మీ నరసయ్య, దొడ్లే అశోక్, బుర్ర ఆంజనేయులు గౌడ్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులతో దీపావళి సంబరాలు జరిపిన ప్రిథ్వీరాజ్





ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్21 ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి దీపావళి పండుగ రోజు చిన్నారులకు ఆనందం పంచుతూ వస్తున్న ప్రిథ్వీరాజ్ ఈ సంవత్సరం కూడా అదే ఆనందాన్ని పునరావృతం చేశారు పటాన్చెరు నియోజకవర్గంలోని బొల్లారంలోని డిజైర్ సొసైటీలో ఉంటున్న అనాధ చిన్నారులకు టపాకాయలు పంపిణీ చేస్తూ వారు ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు ఎం డి ఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం నిర్వహించబడే ఈ కార్యక్రమాలు సమాజంలో ఆనందం సానుకూలతను పెంపొందించడంలో సహాయపడుతున్నాయి ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ చిన్నారుల చిరునవ్వుకన్నా విలువైనది ఏమీ లేదు వారి ఆనందం నాకు దీపావళి వెలుగుల్లా అనిపిస్తుంది అని చెప్పారు చిన్నారులు హర్షంతో ప్రిథ్వీరాజ్ థాంక్యూ అన్న హ్యాపీ దీపావళి అని కృతజ్ఞతలు తెలిపారు ఎం డి ఆర్ ఫౌండేషన్ వెలుగులు పంచే చేతులు చిరునవ్వులు సృష్టించే మనసులు

# పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే



జగిత్యాల జిల్లా అక్టోబర్ 21 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్,పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పిలు, సీఐ లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ములకలపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన



సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రజా గొంతుక అక్టోబర్ 21 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిసమీకృత వ్యవసాయం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.మంగళవారం ఆయన ములకలపల్లి మండలంలోని పలు గ్రామాలను విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా రాజుపేట గ్రామంలో చింతకాయల నాగేశ్వరరావు,కుమారి దంపతులు నిర్వహిస్తున్న కౌజు పిట్టల యూనిట్‌ను కలెక్టర్ పరిశీలించారు.మండల సమైక్య సహాయంతో రుణం పొందిన రైతు,కౌజు పిట్టలతో పాటు నాటు కోళ్లు మరియు మేకల పెంపకం చేపడుతున్నట్టు కలెక్టర్‌కు వివరించారు.రైతు తెలిపిన ప్రకారం,300 కౌజు పిట్టల పెంపకం చేపట్టామని ఇప్పుడు పంట చేతికి వచ్చిందని దీని ద్వారా నెలకు సుమారు 15,000 ఆదాయం పొందుతామని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.రానున్న సంవత్సరంలో జిల్లాలో 500 చేపల పెంపక యూనిట్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని,చేపల పెంపకంతోపాటు అదే ప్రాంగణంలో కౌజు పిట్టలు,నాటు కోళ్లు,మేకల పెంపకం వంటి సమీకృత వ్యవసాయ విధానాలను అమలు చేయడం ద్వారా చేపల పంట చేతికి వచ్చేంతవరకు రైతులు నెలవారీ ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు.ఈ ఆదాయాన్ని రైతులు చేపల పెంపకానికి తీసుకున్న రుణాలకు ఈఎంఐగా చెల్లించడం ద్వారా ఆర్థికభారం తగ్గుతుందని పేర్కొన్నారు.అలాగే,రైతు పామాయిల్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.తదుపరి పూసగూడెం గ్రామంలోని డంపింగ్ షెడ్లో గ్రామపంచాయతీ వర్కర్లు తయారు చేస్తున్న బయోచార్ (జీవ బొగ్గు) తయారీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.ఎండిన చెట్ల కొమ్మలు,తుమ్మ వంటి పదార్థాలను చిన్న ముక్కలుగా చేసి మంట ద్వారా బయోచార్ తయారుచేసే విధానాన్ని సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ.ఈ విధంగా తయారైన బయోచార్‌ను గోమూత్రం మరియు గోవుపేడలో కొన్ని రోజులు నానబెట్టి ఆరబెట్టి పొడిచేసి పంటలకు సేంద్రియ ఎరువుగా వాడితే భూసారం మెరుగుపడి అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు.గ్రామపంచాయతీలు చెత్త సేకరణ సమయంలో తడి చెత్త,పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని ఆయన ఆదేశించారు.డంపింగ్ యార్డుల్లో తయారైన కూరగాయ వ్యర్థాల కంపోస్ట్ ఎరువును పరిశీలించారు.అనంతరం కలెక్టర్ పాతగంగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణవాటికను సందర్శించారు.అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో ముచ్చటించి,వారికి అందిస్తున్న ఆహారం గురించి వివరాలు తెలుసుకున్నారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణవాటిక ఏర్పాటు చేసి,పిల్లలు,గర్భిణీలు,బాలింతలకు సేంద్రియ పద్ధతిలో పండించిన ఆకుకూరలు,కూరగాయలు ఉచితంగా అందిస్తున్నారని సిబ్బంది వివరించారు.కేంద్రంలో పెంచిన ఆరు రకాల ఆకుకూరలను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.అన్ని ఆకుకూరలు ఒకేసారి కాకుండా వారానికోసారి మారుస్తూ అందుబాటులో ఉంచాలని సూచించారు.మునగ,వెలగా,చింత,ఉసిరి,కరివేపాకు వంటి మొక్కలను కూడా పెంచాలని సూచించారు.గర్భిణీల కోసం ప్రత్యేకంగా పోషకవాటికలను అభివృద్ధి చేయడం ద్వారా వారికి సమృద్ధమైన పోషకాహారం అందించవచ్చని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు,గర్భిణీలు,బాలింతలు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన,తాసిల్దార్ గన్యా నాయక్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డిపోరాటఫలితమేశ్రీరాంసాగర్‌రెండవదశసాధన




ఎం సి పి ఐ యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 21)సూర్యాపేట:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కృష్ణ గోదావరి నది జలాల అను సంధానకర్త భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత సామాజిక న్యాయ రథసారథి విప్లవాల ఎర్ర సూర్యుడు కరివిరాల కొత్తగూడెం ఎర్రజెండా ముద్దుబిడ్డ శ్రీరాంసాగర్ రెండవ దశ సాధన సాధించిన పోరాటాల భీముడు ఎం సి పి ఐ యు పోలిటి బ్యూరో సభ్యులు అమర జీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరణం చేయాలని ఎం సి పి ఐ యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న ప్రభుత్వానికి ఒక ప్రకటనలో మంగళవారం విజ్ఞప్తి చేశారు.బి.యన్ రెడ్డి సాయుధ పోరాటం నుండి మొదలుకొని రెండుసార్లు శాసనసభ్యులుగా, మూడుసార్లు ఎంపీగా 25 సంవత్సరాలు ప్రజా ప్రతినిధిగా ఎన్నికై చట్టసభలలో ప్రజల పక్షాన ప్రాతినిధ్యం వహించి తన యొక్క కంచు కంఠాన్ని అసెంబ్లీ పార్లమెంటులో వినిపించి ప్రజలకు సాగునీరు తాగునీరు అందించాలని పరితపించి ప్రజా ఉద్యమాలను నిర్మించి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టించి కాల్వ కోసం బడ్జెట్ కేటాయింపు చేసి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి గారిచే కాలువను సర్వే చేయించి అధికారులతో చర్చలు జరిపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 1996 మార్చి ఆరో తారీఖున ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మిర్యాలగూడ ఎంపీగా ఉన్న బి.యన్.రెడ్డి స్వయంగా దగ్గర ఉండి తుంగతుర్తి నియోజకవర్గ తిరుమలగిరి మండల ప్రగతి నగర్ పనిగిరి వద్ద స్వయంగా దగ్గర ఉండి కాలువకు శంకుస్థాపన చేయించిన వీరుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి అని గుర్తు చేశారు. 1999 సంవత్సరము దామోదర్ రెడ్డి శిలాఫలకం వద్ద రక్త తర్పణం చేశారని వెంకన్న గుర్తు చేశారు ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రులతో నీటిపారుదల శాఖ మంత్రులు కడియం శ్రీహరి, పొన్నాల లక్ష్మయ్య లతో అనేకసార్లు చర్చలు జరిపి ఉత్తరాలు రాసి మైలారం స్టేజి వద్ద మండుటెండలు సదస్సులు రాస్తారోకోలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి గోదావరి నీరు చూసి తీరుతానని పరితపించి 2008 మే 9 వ తేదీన మరణించారని మే 16న సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన బి.ఎన్.రెడ్డి సంతాప సభలో ఆనాటి హోంశాఖ మంత్రి జానారెడ్డి , మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, ప్రభుత్వం తరఫున ఎస్సారెస్పీ కాలువకి బి.యన్ రెడ్డి పేరు పెడతామని ప్రకటించిన విషయం ప్రజలు మర్చిపోలేదని తెలిపారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకసార్లు ఉమ్మడి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి గారికి తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్ కు కాలువకు భీమిరెడ్డి పేరు పెట్టాలని వినతిపత్రాలు ఇవ్వటం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు బి.యన్.రెడ్డి వర్ధంతి సభలో హాజరై అసెంబ్లీలో చర్చించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి శ్రీరామ్ సాగర్ రెండవ కాలువకు భీమిరెడ్డి పేరు పెట్టిస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి దినకర్మలకు వచ్చిన సిఎం కాలువకు దామోదర్ రెడ్డి పేరు ప్రకటించారని పునర్ ఆలోచించి ఆ ప్రకటనను వెనక్కి తీసుకొని శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పేద ప్రజలకు ఆపద్బాంధవుడు సంధి మల్లారెడ్డి



జగిత్యాల జిల్లా అక్టోబర్ 21 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నరసింహుని పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి మండలంలోనిఆపదలో ఉన్న వారిని ఆదుకునే కుటుంబ నేపథ్యం.తో వచ్చినప్పుడుమండలంలోని ప్రజలను దగ్గరకు చేర్చుకునిఆదుకున్నాడనీ ప్రజల ప్రగాఢ విశ్వాసం.తెలిపారు మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలోని సామాన్య కార్యకర్తగా ప్రజాసేవకుఅంకితమయ్యారు. అన్నా అంటే నేనున్నా అంటూ ప్రజలవద్దకు వెళ్ళి వాళ్ళ సమస్యలను పరిష్కరిస్తున్నాడు. తన సొంత నిధులతో నరసింహుని పేట గ్రామంలో సిమెంటు రోడ్లు డ్రైనేజీలు స్మశాన వాటిక కళ్యాణ మండపం తన దగ్గరకు వచ్చిన నిరుపేద ఆడబిడ్డకు కళ్యాణం కొరకు పుస్తె మట్టలు ఇవ్వడం జరిగింది త్రాగునీటి సమస్య ఉన్న వార్డులలో త్రాగునీటి సమస్య తీర్చారు. అలాగే బోరుబావిలో నీరు రాకపోగా బోరు. వేయించండి అంటే గ్రామీణ ప్రజల దాహార్తిని తీర్చడానికి బోర్లు వేయించాడు. వీధి దీపాలు లేని చోట వీధి దీపాలు అమర్చడం జరిగింది. పేద విద్యార్థులకు పై చదువులకోసం ఆర్థిక సాయం అందించారు. పలు గ్రామాలలో అనారోగ్యంతో మరణించిన, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు నేనున్నా అంటూ బరోసా కల్పించి తనవంతు ఆర్థిక సహాయం అందిస్తూ పేద కుటుంబాలకు అండగా ఉంటున్నాడు కరోనా సమయంలో విద్యార్థినులకు ఆన్లైన్ క్లాస్ లు వినడానికి స్మార్ట్ ఫోన్లు అందజేశారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ అందించడం జరిగింది.నరసింహుని పేట గ్రామంలో నెలకొల్పబడిన హనుమాన్ ఆలయనిర్మాణం తన వంతు ఆర్థిక సాయం గుడికి అందజేశారు. ఈ విధంగా మండలం లో నే కాకుండా ఆయన దగ్గరకు వెళ్లి అన్నా నాకు ఈ సమస్య ఉంది అంటే వారికి తనవంతు సహాయం అందిస్తూ పేదప్రజల గుండెల్లో గుడికట్టుకున్న




# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

ఎస్సై రాజు ప్రజా గొంతుక న్యూస్ 21 10 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎస్సై రాజుతెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని అమరుల నివాళులు అర్పించారు




# విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరవలేనివి. "మద్దూరు ఎస్.ఐ షేక్ మహబూబ్"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:21:: మద్దూరు న్యూస్::శాంతిభద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ఉన్న పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం ఎస్సై షేక్ మహబూబ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది అదేవిధంగా ప్రజలు ఆ మహనీయులైన అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ఐదు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఐ షేక్ మహబూబ్ మాట్లాడుతూ, 1959లో భారత్ చైనా సరిహద్దులో విధి నిర్వహణలో అమరులైన భారత పోలీసులను స్మరించుకుంటూ దానికి గుర్తుగా ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వహించుకుంటామని అన్నారు. పోలీసులు తమ త్యాగం, సేవతో నిస్వార్థానికి నిజమైన ప్రతీకలుగా నిలిచారని ప్రశంసించారు. అమరులైన పోలీసులు మహానుభావులని, వారి ఆశయాలను అనుసరించి ప్రజలకు చిత్తశుద్ధి, నీతి, నిజాయితీతో సేవ చేయాలని సిబ్బందికి సూచించారు. గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీసు అమరవీరులను స్మరిస్తూ గుర్తు చేశారు. అనంతరం పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు మద్దూరు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 42శాతం బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు "గుండెగోనిలలితమల్లేశండిమాండ్"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:21:: మద్దూరు న్యూస్::గత బిఆర్ఎస్ ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్ కుదించడం వలన బీసీలకు నష్టం జరిగిందని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఎజెండాలో పొందుపరిచిన అంశం అమలు చేయడానికి కృషి చేసిందంటు, ప్రస్తుతం 42 శాతం బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని



మద్దూరు మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గుండెగోని లలిత మల్లేశం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనాభాలో సగ భాగానికి పైగా ఉన్న బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. 56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే కొన్ని వర్గాలు ఎందుకు అడ్డుకుంటున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, కుల గణన ప్రక్రియ పూర్తి చేసి, శాసన సభలో బిల్లు ఆమోదం పొంది గవర్నర్ పంపించింది వాస్తవం కాదా అని, పంపి 3 నెలలు గడుస్తున్నప్పటికి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించకపోతే బీసీలు అత్యంత వెనుకబాటుకు గురవుతున్నారని, కనీస ప్రాతినిధ్యం లేక బీసీలు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. మీమేంతో మాకంతా, రిజర్వేషన్లు బీసీల న్యాయమైన హక్కు, 56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఎవరి హక్కులు కాలరాయట్లేదని, ఈ రిజర్వేషన్లు ఎవరికి వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. కొంత మంది మిత్రులు కావాలని రిజర్వేషన్లు అడ్డుకుంటూ రాక్షస ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం గల్లీలో ఒక మాట ఢిల్లీలో ఒక మాట మాట్లాడుతూ బీసీల రిజర్వేన్ల అంశాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, బీసీ సమాజాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారని అన్నారు. పార్లమెంటులో వెంటనే చట్టం చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమ కార్యాచరణతో కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం22అక్టోబర్2025

# పాస్ పోర్ట్ మిస్సింగ్ దాడిగొప్పుల తిరుపతి



జగిత్యాల జిల్లా అక్టోబర్ 21 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన దాడిగొప్పుల తిరుపతి తండ్రి పోసన్న వయస్సు 41 సంవత్సరాలు అను అతను కుటుంబ పోషణ కోసంవిదేశాలకు వెళ్ళదానిక అగ్గిమల్ల నుండి జగిత్యాల వెళ్లే దారిలో అగ్గిమల్ల నుండి గొల్లపల్లి మధ్యలో పోవడం జరిగింది బైక్ పైన వెళ్తుండగా బండి లో నుండి టి 4796782 నంబరుగల పాస్ పోర్ట్ పోవడం జరిగింది కావున ఎవరికైనా దొరికిన నా చిరునామాకు పంపగలరు తను బాదవప్తహృదయం తో తన బాధను చెప్పుకుంటు విలపించాడు

# ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసే వారిపై చర్యలు తీసుకోవాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న గిరిజనేతరులు పై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ నాయకులు సోందే మల్లు దొర డిమాండ్ చేశారు. మండలంలో లక్ష్మీనగరం గ్రామంలోని కమ్మ వీధిలో సర్వే నెంబర్ 1 లో గల ప్రభుత్వ భూమి ని కొందరు గిరిజనేతరులు చట్టానికి విరుద్ధంగా ఆక్రమించుకొని, ఆ భూమిలో గ్రావెల్ పోసి భూమిని చదును చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజనేతరులు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నా.... అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో అని ప్రశ్నించారు. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూముల పై విచారణ చేపట్టి ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోందె నారాయణ, సోడి శ్రీను, సత్తిబాబు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీ చైర్మన్ గాంధీకి దీపావళి శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 21 (ప్రజాగొంతుక) : దీపావళి పండుగను పురస్కరంచుకొని ఎమ్మెల్యే అరికపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మంగళవారం మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజ్, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, గురుచరణ్ దుబే, ఇంద్రసేన లు ఎమ్మెల్యే గాంధీని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



# మద్యం సేవించి వాహనాలు

నడపకూడదు: ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి జగిత్యాల జిల్లా అక్టోబర్ 21 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల శివారులో మంగళవారం సాయంత్రం ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ను అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదన్నారు.



# మురళీధర్ కాలనీలో ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 21 (ప్రజాగొంతుక) : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పాదయాత్ర చేపడుతున్నామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని మురళీధర్ సొసైటీ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుందని, ఔట్ లెట్ సరిగ్గా లేక రోడ్డుపై ప్రవహిస్తుందని, డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సీసీ రోడ్లు వేయాలని, మంచి నీటి వ్యవస్థను మెరుగు పరచాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, మ్యాన్ హెూల్ నుండి మ్యాన్ హెూల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఔట్ లెట్ సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని జలమండలి అధికారులకు ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. అవసరమున్న చోట మ్యాన్ హెూల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ సొసైటీ కాలనీ వాసులు %+ూ% మూర్తి, శంకర్, దయాకర్ రెడ్డి, వరలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గతం నుంచి వెలగని విద్యుత్ లైటు



– ప్రమాదకరంగా విద్యుత్ స్తంభానికి అల్లుకుపోయినచెట్లతీగలు

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రగతి హై స్కూల్ సమీపంలో ఉన్న పార్కు వెనకాల విద్యుత్ స్తంభానికి విద్యుత్ లైటు గత నుంచి వెలగడం లేదు. మరియు విద్యుత్ తీగలకు అల్లుకు పోయిన ఆ తీగలను తొలగించాలని లైటు వెలిగే విధంగా చూడాలని మరియు ముందస్తు ప్రమాదాలు జరగకుండా మున్సిపాలిటీ అధికారులను ఆ వీధి ప్రజలు కోరుతున్నారు.



# విలేఖరి మాతృమూర్తి మృతి....

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నెల్లిపాక గ్రామానికి చెందిన ఓ దినపత్రిక పరసబోయిన రాధాకృష్ణ మాతృమూర్తి సుభద్ర మంగళవారం మృతి చెందారు.ఈ విషయం తెలిసిన వెంటనే మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి బిక్షమయ్య ఆమె స్వగృహానికి వెళ్లి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి , ప్రధాన కార్యదర్శి తూము పెద్ద రాఘవులు, చెంచల రాము, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, బచ్చువెంకటరమణ బారాస్ సంపత్, కుంజ భాస్కర్, మానాది రాఘవులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాపన్నపేట విద్యార్థి ప్రతిభ



ప్రజాగొంతుక( పాపన్నపేట, అక్టోబర్ 21)ఇటీవల ఫతాన్ చెరువు లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్ 14 కబడ్డీ పోటీల్లో మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచారు, ఈనెల 16 నుండి 18 వరకు ఫతాన్ చెరువు లో రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 కబడ్డీ పోటీలు నిర్వహించారు ,అందులో ఉమ్మడి పది జిల్లాల క్రీడాకారులు పాల్గొనగా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో పాపన్నపేట విద్యార్థి ఎస్ నరసింహులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు ఈ సందర్భంగా నరసింహులును పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు ,ఈ సందర్భంగా విజయానికి కృషిచేసిన పాపన్నపేట పిడి రమేష్ ను ప్రధాన ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు.



# ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా పీపుల్స్ యూత్

ప్రజా గొంతుక ప్రతినిధి// కాల్వశ్రీరాంపూర్ (మేడిద రవీందర్ రెడ్డి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఉషన్నపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల శ్రీను (ఈదురు),ఎండీ అమీనబి కుటుంబాలకు పీపుల్స్ యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు 25 కేజీల బియ్యం,పప్పు, ఉప్పు, చెక్కర,పాలు,పెరుగు,నూనె,పండ్లు,నిత్యవసర సరుకులు కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. పీపుల్స్ యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ సమాజ సేవే మా ధ్యేయంగా పీపుల్స్ యూత్ ప్రారంభించడం జరిగింది. మా యూత్ సభ్యులందరి సహకారంతో గ్రామంలో ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకు ఆపదలో ఉన్నవారికి, విద్యా వైద్యం కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీపుల్స్ యూత్ అధ్యక్షుడు ముస్కు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ముస్కు రాజు,క్యాషియర్ ముస్కు (దండ) రవితేజ,సలహాదారుడు మేడిద జయంత్,యూత్ సభ్యులు ముస్కు రాజేందర్, అనుముల వంశీ,ఎర్ర అరవింద్ ,ముస్కు వినయ్,మేడిద వినయ్,ఎర్ర హరికృష్ణ,ముస్కు రవితేజ,పెండ్లి సాయికృష్ణ,ముస్కు శ్రీనాథ్,ముస్కు విధాత్,ముస్కు సాయికిరణ్,మేడిద శ్రావణ్, బండారి సంపత్ పాల్గొన్నారు..



# తప్పుడు వార్తపై ఒగ్గు కళాకారుల ఆగ్రహం

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:వేలేరు మండలంలోని షోడాశపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఉత్తమ ఒగ్గు కథ, నటరాజ అవార్డు అందుకున్నట్లు పత్రిక ఈ నెల 14న ప్రచురించిన వార్తపై ఒగ్గు కళాకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ వార్త పూర్తిగా అసత్యమని, వాస్తవాలను తెలుసుకోకుండా ప్రచురించడం సరికాదని హనుమకొండ జిల్లా ఒగ్గు కళాకారుల సంఘం, మండల ఒగ్గు కళాకారుల సంఘ నాయకులు మండిపడ్డారు.ఈ మేరకు హనుమకొండ జిల్లా ఒగ్గు కళాకారుల సంఘ అధ్యక్షుడు మంగ బీరయ్య, సభ్యులతో కలిసి స్పందిస్తూ షోడాశపల్లి, మల్లీ కుదుర్ల గ్రామాల ఒగ్గు కళాకారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. సంఘం పిలుపుతో సంపత్ ను ఈ నెల 19న విచారణకు పిలిపించగా, తాను అసలు ఒగ్గు కళాకారుడు కాదని, తప్పుడు వార్త వ్రాయించుకున్నానని ఒప్పుకున్నాడు. సంఘాన్ని, కళాకారులను క్షమాపణ కోరడంతో వివాదం సద్దుమణిగింది.ఈ సందర్భంగా జిల్లా, మండల ఒగ్గు కళాకారుల సంఘ నాయకులు మాట్లాడుతూ వాస్తవాలు సేకరించకుండా, నిర్ధారణ లేకుండా వార్తలు ప్రచురించడం పత్రిక ప్రతిష్టకు భంగం కలిగిస్తుందని తెలిపారు. తప్పుడు వార్తకు కారణమైన రిపోర్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా, మండల ఒగ్గు కళాకారుల సంఘ నాయకులు, మండలంలోని పలు గ్రామాల ఒగ్గు కళాకారులు పాల్గొన్నారు....



# రెడ్డి మిత్రమండలి వారి ఆధ్వర్యంలోరోడ్డుకుమరమ్మతులు.

ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.జోగులాంబగద్వాలజిల్లా,మానవపాడుమండలం నారాయణపురం గ్రామం నుండి జాతీయ రహదారి(హైవే44)వరకు గల రెండుకిలోమీటర్ల రోడ్డుకుఇరువైపులఉన్నగుంతలనుఎర్రమట్టితోసుమారు70వేలరూపాయలతోనారాయణపురం రెడ్డి మిత్రమండలి వారిఆధ్వర్యంలోచందాలు వేసుకుని రోడ్డును మరమ్మతులుచేయించడం జరిగింది. సుదూర ప్రాంతాలనుండిదేవస్థానానికివచ్చేభక్తులసౌకర్యార్థంఇబ్బందులు,లేకుండాచేసిననారాయణపుర ంగ్రామరెడ్డిమిత్రమండలి వారికి గ్రామ ప్రజలు తమసంతోషాన్ని,వెలిబుచ్చి అభినందనలు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# కోరపల్లిలోఅంబరాన్నంటిన దీపావళి సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు  జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో మంగళవారం రోజు దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు స్వాతి నక్షత్రంతో కూడిన ఉదయ వ్యాప్తికి ఉండడం వల్ల దీపావళి పూజలతో పాటుగా కేదారేశ్వరి వ్రతం సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు పటాసులు వెలుగులు లక్ష్మీ పూజలతో సందడిగా మారింది అసలు దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం దీపం అంటే త్రిమూర్తి స్వరూపం దీపంలో మూడు రకాల కాంతులు ఉంటాయి ఎర్రని కాంతి బ్రహ్మదేవునికి నీలి కాంతి విష్ణువుకు తెల్లని కాంతి పరమేశ్వరునికి ప్రతికలు పటాసులు కాల్చి ఆనందంగా జరుపుకునే పండుగల్లో దీపావళికి ప్రత్యేక స్థానం ఉంది పురాణాల ప్రకారం నరకాసుర వద రాముడు అయోధ్యకి తిరిగి వచ్చి భరతుని కలుపుకున్న రోజు పాండవులు అజ్ఞాతవాసం నుండి హస్తినాపురానికి తిరిగి వచ్చింది ఈరోజు చర్చ చక్రవర్తుల్లో ఒకరైన విక్రమాదిత్య పట్టాభిషేకం జరిగింది ఈరోజు బలి చక్రవర్తిని వామనుడు పాతాళానికి పంపిన రోజు చతుర్థిసినాడు దీపోత్సవం చేసి ఇమతర్పణం చేయాలని ధర్మశాస్త్రాల్లో ఉంది

# ప్రకాష్ సింగ్ కి ఘన నివాళులు

## అర్పించిన జిల్లా అధ్యక్షుడు హన్మంతరావు



జగిత్యాల జిల్లా అక్టోబర్ 21 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సమాజం లో శాంతి బద్రత వీధి నిర్వాహన లో భాగం గా మా పూర్వ పెగడపల్లి మండల ముద్దు బిడ్డ తిర్మలాపురం గ్రామ వాసి బిగ్యాని ప్రకాష్ సింగ్ సంఘ విద్రోహ శక్తులు అయిన తీవ్రవాదులు సింగరాయకొండ లో మందు పాతారా పేలి వీర మరణం పొందిన వీర జవాన్ జోహార్ ప్రకాష్ సింగ్జోహార్ అని ఘన నీవాళ్ళు అర్పించినా భారతీయ జవాన్ కిసాన్ పార్టీ జిలా అధ్యక్షుడు కొండపల్కల హన్మంతరావు మరియు క్యాసా జైపాల్ రెడ్డి మాజీ మండల ప్రదేశిక సభ్యులుతాడగొండ నరేష్  భారతీయ జవాన్ కిసాన్ పార్టీ సభ్యులు మరియు పల్లెపు కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుడు రమేష్ ను పరామర్శించిన

# మాజీ జెడ్పిటిసి వంగల

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కాల్వ శ్రీరాంపూర్, మండలానికి చెందిన  సీనియర్ పాత్రికేయుడు జిలుకర రమేష్ కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కాలు సర్జరీ అనంతరం చికిత్స పొందుతున్నారు.?ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి సోమవారం కరీంనగర్ ఆసుపత్రిలో రమేష్ ను కలిసి పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు రమేష్కు మనో ధైర్యనని చెప్పి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.రమేష్ ను పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి తో పాటు పందిల్ల మాజీ ఎంపీటిసి ధూపం సంపత్ ఉన్నారు.

# బస్తీ దవాఖానను బస్తి దవాఖానను సందర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 21 (ప్రజాగొంతుక) : శేరిలంగంపల్లిలో బస్తీ దవాఖాన ను మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో బస్తీ దవాఖానలు అద్భుతంగా పనిచేశాయి. బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగవద్దు. తమ గడప దగ్గరనే, తమ వాకిట్లోనే వైద్యం అందించాలని ఉద్దేశంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా బస్తీ దవాఖానలను కేసీఆర్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తే హైదరాబాదులో 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశాం. బీఆర్ఎస్ హయాంలో 110 రకాల మందులు ఉచితంగా అందించే వాళ్ళం. 130 రకాల పరీక్షలను ఉచితంగా చేసి పేషంట్ల ఫోన్లకే రిపోర్టులు పంపించే వాళ్ళం. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టింది. ఆరు నెలల నుండి జీతం రావడం లేదు. బస్తీ దవాఖానలో పనిచేసే సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతాలు రాకపోతే వారు పని ఎలా చేస్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి. చెప్పడమేమో ఒకటో తారీకు అందరికీ జీతాలు ఇస్తామని చెప్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతం లేదు. కేవలం 60, 70 రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.. 40 రకాల మందులు సప్లై లేదు.పేషెంట్లను మాట్లాడితే కొన్ని మందులు ఇస్తున్నారు.. కొన్ని మందులు బయట కొనుక్కోవాలని చెప్తున్నారు అని అంటున్నారు. టెస్టులలో బీ12 %ు%3 టెస్టులకు రీ ఏజెంట్లు సప్లై లేకపోవడం వల్ల అన్ని రకాల టెస్టులు జరగడం లేదు. బస్తీ దవాఖనలో మందులు సరఫరా చేసే తెలివి ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వ సిబ్బందికి జీతాలు వస్తున్నాయా లేదా అనే రివ్యూ చేసే తెలివి కూడా రేవంత్ రెడ్డికి లేదని హరీష్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో 108 సర్వీస్ సకాలంలో రాకపోవడం వల్ల, వైద్యం అందకపోవడం వల్ల మనిషి ప్రాణం పోయింది. హాస్పిటల్లో కేసీఆర్ కిట్టు ఇవ్వకపోవడం వల్ల 20% డెలివరీలు ప్రైవేటు ఆసుపత్రికి బదిలీ అయ్యాయి. కేసీఆర్ మీద కోపంతో పథకాలను బంద్ చేస్తే పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎంతసేపు మద్యం దుకాణాలు పెంచుదామా, సారా ఎట్లా అమ్ముదామా, పైసలు ఎట్ల సంపాదిద్దామా, అని తప్ప వేరే ఆలోచన రేవంత్ రెడ్డికి లేదు. వైన్ షాపుల టెండర్లకు రెండు లక్షల నుండి మూడు లక్షలకు పెంచి అడ్డగోలుగా డబ్బు సంపాదించాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారన్నారు.

# ఘనంగా టీజేయు ప్రధాన కార్యదర్శి రాజేష్ జన్మదిన వేడుకలు

## టీజేయు అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్



జనగామ , అక్టోబర్ జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, ఆదేశాలతో  జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్,ఆధ్వర్యంలో టీజేయు  ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.  ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాజేష్, సమాజంలో ఉన్నత విలువలకు ప్రాధాన్యం ఇస్తూ మునుముందు జర్నలిజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్, మాట్లాడుతూ తనకు జన్మదిన శు భాకాంక్షలు చెప్పిన తన సహచర జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు మునుముందు జర్నలిస్టుల అభివృద్ధికై పాటుపడతానని మా నినాదానమే జనం కోసమే జర్నలిస్ట్ సమాజంలో జర్నలిజం తరపున ఉన్నత సేవలు అందించుటకై నేను ఎప్పుడు ముందుంటానని అన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు మంగ శంకర్, ప్రధాన కార్యదర్శి సుప్రీం, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు సాంబయ్య కోశాధికారి నవీన్ చారి సహాయ కార్యదర్శులు అప్రోజు  అర్జున్ కుమార్, మధు, పరశురాములు,  తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం కిరాణం షాపులో చోరీ

ప్రజాగొంతుక /కేసముద్రం/ అక్టోబర్/ 21కేసముద్రం స్టేషన్ పరిధి లో  మా చాముండా కిరాణా షాప్ నందు తేదీ 20.10.2025 రోజున గుర్తు తెలియని దొంగలు అర్ధ రాత్రి సుమారు 01: 00 గంటలకు షాప్ తాళాలు పగులగొట్టి షాప్ లోకి ప్రవేశించి సిగరెట్ కాటన్  బాక్స్ లు, మరికొన్ని కిరాణాసామాన్లను మరియు 10 వేల రూపాయల చిల్లర నగదును దొంగాలించుకు పోయారని ,షాప్ లో ఉన్నసి సి టి వి  కెమెరాలను కుడా ద్వంసం చేశారని పోయిన వాటి విలువ మొత్తం 1,80,000 రూపాయలు ఉంటాయని  షాప్ యజామని దేవాశి పెరాజా రాం ఫిర్యాదు ఇవ్వగా  ఫిర్యాదు పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కేసముద్రం ఎస్ ఐ కె. క్రాంతి కిరణ్ గారు తెలియజేసారు.